జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

మంగళవారం | 10 | మార్చి | 2026 ◆ పేజీలు : 9



# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యతతో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,సంపత్ రావులతో కలిసి ప్రజల నుండి ఆశించినంతగా అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తు రాగా వాటిలో

మిగతా 2 లో...



# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా, ప్రతినిధి మార్చి 09 (ప్రజాజ్యోతి) :** మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ఘనపూర్ స్టేషన్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పేర్కొన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఘనపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య రెడ్డి, చిల్పూరు బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ శ్రీధర్ రావు, గ్రంథాలయ సంస్థ కమిటీ ఛైర్మన్ మారుజోడు రాంబాబుతో కలిసి ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళామణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎందరో మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారన్నారు. అందులో ప్రధానంగా భారతదేశంలో సావిత్రి భాయి పూలే, దుర్గాబాయి దేశ్ముఖ్ విద్యాలయాలను నెలకొల్పి, బాలికా విద్య కొరకు కృషి చేశారని పేర్కొన్నారు. శిస్తుకు వ్యతిరేకంగా కాకతీయ

మిగతా 2 లో...

# ఈ వేస్ట్ వల్ల పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 09 ( ప్రజాజ్యోతి ):** ఈ–వేస్ట్ వల్ల పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. జనగామ మండలంలోని శామీర్పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల డీఆర్సీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రై వేస్ట్ కలెక్షన్ సెంటర్‌లో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. కేంద్రంలో సేకరించిన పొడి చెత్త వర్గీకరణ, నిల్వ విధానం, రికార్డుల నిర్వహణను తనిఖీ చేసి, అందుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సక్రమంగా సేకరించాలని, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వర్గీకరించి పునర్వినియోగానికి పంపాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, కార్మికులు భద్రతా పరికరాలు ఉపయోగించాలని ఆదేశించారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచి ప్రతి ఇంటి నుంచి చెత్తను సరిగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా కేంద్రంలో

మిగతా 2 లో...

# రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



2 లో...



## మురిపిస్తున్న మొక్కజొన్న పంట

# రైతుల ఆశలు చిగురిస్తున్న వేళ

నమ్ముకున్న నేలతల్లి నమ్మకం వమ్ము చేయలేదు.. రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేసిన పంట పచ్చగా కళకళలాడుతోంది. కంటికి రెప్పలా కాపాడుకున్న మొక్కజొన్న కంకి ఇప్పుడు ఇంటికి వచ్చే వేళయింది. కానీ, అన్నదాత కళ్లలో మాత్రం ఆనందం ఆవిరవుతోంది.

- మొక్కజొన్న రైతుకు ధర వేదన.. రెక్కల కష్టానికి దక్కని ఫలితం!
- చేతికందిన పంట.. గిట్టుబాటు ధరపై అన్నదాతల ఆందోళన.



2 లో..

● చెన్నారావుపేట, ప్రజాజ్యోతి

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

(మొదటి పేజీ తరువాయి...)

రాజులకు ఎదురు తిరిగిన ధీరవనితలైన సమ్మక్క – సారక్కలు స్ఫూర్తిదాయకమన్నారు. భూమి కోసం – భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎంతగానో కొనియాడారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, కోట్లలో వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాలు ఉన్నాయని, అది దేశానికే చాలా గర్వకారణమని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యవస్థను విస్తరించడంతో పాటు మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటూ, తల్లులు, శిశువుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. నిజమైన మహిళా సాధికారత ఇంటి నుంచే ప్రారంభమవుతుందన్నారు. ఓ తండ్రి తన కుమార్తెకు “నీ కలలు కూడా అంతే ముఖ్యమైనవి” అని చెప్పినప్పుడు అది ప్రారంభమవుతుందని, పాఠశాలలో బాలికలను ప్రశ్నలు అడగడానికి, పోటీపడడానికి, నాయకత్వం వహించడానికి ప్రోత్సహించినప్పుడు అది ప్రారంభమవుతుందని, అలాగే సమాజంలో మహిళల భద్రత కేవలం వారి సమస్యగా మాత్రమే కాకుండా అందరి బాధ్యతగా భావించినప్పుడు అది నిజంగా ఆచరణలోకి వస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. అదే విధంగా వివిధ శాఖల ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ కోదండరాములు, డీసీపీఓ రవికాంత్, మిషన్ శక్తి కో–ఆర్డినేటర్ శారద, పలు శాఖల జిల్లా అధికారులు, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హసన్ పర్తి,మార్చి–9(ప్రజాజ్యోతి):** వరంగల్, కరీంనగర్ ప్రధాన జాతీయ రహదారిలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో వరంగల్, కరీంనగర్ మార్గంలో ఉన్న హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు సమీపంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవిస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, సాగునీటి పారుదల, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి ప్రమాదకరంగా ఉన్న బ్లాక్ స్పాట్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ( దిశా ) సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద చోటు చేసుకుంటున్నా రోడ్డు ప్రమాదాలు, జరుగుతున్న ప్రాణ నష్టం పై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత అధికారులకు తెలియజేయగా కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్‌స్పాట్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు విస్తరణకు ఉన్న అవకాశాలను ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ అక్కడికక్కడే సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకున్న బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణతో ప్రమాదాలు తగ్గుతాయి కాబట్టి ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ కిరణ్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు , సాగునీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



(మొదటి పేజీ తరువాయి...)

భూసమస్యలు 17, ఇందిరమ్మ ఇండ్లు 03, పెన్షన్ 15, ఉద్యోగ కల్పన 02, ఇతర శాఖలకు సంబంధించిన 12 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వాటిని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా స్థాయి అధికారులు, మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ వేస్ట్ వల్ల పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఎలా సేకరిస్తున్నారు, వాటిని ఎలా వర్గీకరిస్తున్నారు అనే విషయాలపై ఆరా తీశారు. ప్రజల్లో ఈ–వేస్ట్ సేకరణపై అవగాహన కల్పించి, వాటిని సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో డీపీఓ వసంత, డీఎల్పీఓ వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ సంపత్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మురిపిస్తున్న మొక్కజొన్న పంట

# రైతుల ఆశలు చిగురిస్తున్న వేళ



**నమ్ముకున్న నేలతల్లి నమ్మకం వమ్ము చేయలేదు.. రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేసిన పంట పచ్చగా కళకళలాడుతోంది. కంటికి రెప్పలా కాపాడుకున్న మొక్కజొన్న కంకి ఇప్పుడు ఇంటికి వచ్చే వేళయింది. కానీ, అన్నదాత కళ్లలో మాత్రం ఆనందం ఆవిరవుతోంది.**

- మొక్కజొన్న రైతుకు ధర వేదన.. రెక్కల కష్టానికి దక్కని ఫలితం!
- చేతికందిన పంట.. గిట్టుబాటు ధరపై అన్నదాతల ఆందోళన.



- చెన్నారావుపేట, ప్రజాజ్యోతి

ఆరుగాలం శ్రమించినా, ఆశించిన గిట్టుబాటు ధర వస్తుందో రాదో అన్న బెంగ చెన్నారావుపేట మండల కేంద్రంలోని మొక్కజొన్న రైతులను వెంటాడుతోంది. విత్తనం వేసిన నాటి నుండి పంట చేతికి వచ్చే వరకు రైతులు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. అదును చూసి నీరు పెట్టడం, సమయానికి యూరియా, ఎరువులు వేయడంతో పాటు, ఏ తెగుళ్లు సోకకుండా నిరంతరం నిఘా ఉంచాల్సి వస్తోంది. కోతుల బారి నుండి పంటను రక్షించుకోవడానికి రాత్రంతా జాగారం చేస్తూ రైతులు కాపాడుకుంటున్నారు. పెరిగిన పెట్టుబడి వ్యయాలు, కూలీల ఖర్చులు రైతు నడ్డి విరుస్తున్నాయి. ప్రస్తుతం చేనులో కంకులు ముదిరి కోతకు సిద్ధంగా ఉన్నాయి. ఈ తరుణంలో రైతులు తమ కష్టాన్ని కళ్లాల్లో ఆరబోసి మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అయితే, ఏటా మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరకే కొనుగోలు చేస్తుండటంతో, తమ శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సక్రమంగా అందుతుందో లేదో అన్న సందేహాలు వారిని వేధిస్తున్నాయి. పెట్టుబడులు భారీగా పెరిగాయి. అప్పులు తెచ్చి సాగు చేశాం. తీరా పంట మార్కెట్‌కు వెళ్తే వ్యాపారులు అడిగిన ధరకే అమ్మాల్సి వస్తోంది. ప్రభుత్వం చొరవ చూపి మా కష్టానికి గిట్టుబాటు ధర కల్పించాలి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకునేందుకు ఉన్నతాధికారులు, ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని రైతులు వేడుకుంటున్నారు. మండల కేంద్రంలోనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అప్పుల ఊబిలో కూరుకుపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 09 (ప్రజాజ్యోతి):** జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారుల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ (157) అర్జీలను స్వీకరించారు. దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. స్వీకరించిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, డి.యస్. వెంకన్న, డీఆర్డీఓ వసంత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మల్లిఖార్జున్ రావు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన,ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి మార్చి 09/ ప్రజా జ్యోతి /** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన, ప్రణాళిక కార్యక్రమం మండలం లోని చెన్నూరు గ్రామంలో సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడమే ప్రజాపాలన లక్ష్యమని అన్నారు. గ్రామంలోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు, ముస్లిం పెద్దలతో సమావేశం

- రంజాన్ సోదరభావం, శాంతి, సామరస్యానికి ప్రతీక
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 09, (ప్రజా జ్యోతి):** సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని క్యాంపు కార్యాలయంలో రంజాన్ పండుగ ఏర్పాట్లపై అధికారులు మరియు ముస్లిం పెద్దలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ముస్లిం సోదరుల రంజాన్ పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.రంజాన్ పండుగ సోదరభావం, శాంతి, సామరస్యానికి ప్రతీక అని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఆత్మకూరు (అక్కంపేట), మార్చి 09 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం అక్కంపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టడం విశేషం.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ పదవులను స్వీకరించి తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించారు. డీఈవోగా చంద్రహాసన్, ఎంఈఓగా శివాంజలి, ప్రధానోపాధ్యాయుడిగా మహేష్ వ్యవహరించి పాఠశాల కార్యకలాపాలను పర్యవేక్షించారు. తరగతుల్లో పాఠాలు బోధించడం, విద్యార్థుల హాజరు నమోదు చేయడం, పాఠశాల క్రమశిక్షణను పాటింపజేయడం వంటి పనులను విద్యార్థులు ఎంతో ఆసక్తితో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్ ఎం పి. మల్లికార్జున్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. పాఠశాల నిర్వహణ ఎలా జరుగుతుందో విద్యార్థులకు ప్రత్యక్షంగా అనుభవం కలుగుతుందని చెప్పారు.అలాగే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలంటే చదువుతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు కొత్త అనుభూతిని అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరమ్ గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షుడిగా రాజేందర్



**హసన్‌పర్తి, మార్చి– 9 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షుడిగా హసన్‌పర్తి మండలం 65వ డివిజన్ మునిపల్లి గ్రామానికి చెందిన బత్తుల రాజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ సోమవారం రాజేందర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.తన నియామకానికి సహకరించిన ఫోరమ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బాషబోయిన రవీందర్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రమేష్, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు రాము చారి తదితర ఉద్యమకారులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఏరుకొండ శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ చేసిన ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 09, (ప్రజా జ్యోతి):** హనుమకొండలోని గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులైన గట్టు రాజ్ నారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. ఈ నేపథ్యంలో, బ్యాంక్ అందించే ప్రమాద బీమా పథకం కింద మంజూరైన బీమా చెక్కును సోమవారం రోజు హనుమకొండ డీసీసీ అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాసంలో రాజ్ నారాయణ భార్య (నామిని) గట్టు సృజనకు బీమా చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మేనేజర్ ఎం. సందీప్ కుమార్ మరియు ఆఫీసర్ ప్రశాంత్ పాల్గొన్నారు. ఆపద సమయంలో ఖాతాదారుల కుటుంబాలను ఆదుకోవడంలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన బ్యాంక్ యాజమాన్యాన్ని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అభినందించారు.

## మహిళా శక్తికి ఘనసన్మానం



**పరకాల, మార్చి 09, (ప్రజాజ్యోతి):** ఒకప్పుడు మహిళలను వంటింటికే పరిమితం చేసేవారని, కానీ నేడు ప్రపంచ ప్రగతికి మహిళలు రథచక్రాలుగా మారారని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని స్త్రీ భూదేవితో సమానమని, స్త్రీ జాతికి పాదాభి వందనమని నేటి సమాజంలో ప్రతిఒక్క మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. స్త్రీలు మానసికంగా, శారీరకంగా బలవంతులని, వారి సహనశక్తి, పట్టుదల, కుటుంబం కోసం వారుచేసే త్యాగాలు అపారమని అన్నారు. మహిళల అభివృద్ధి ద్వారా గ్రామం, దేశం పురోగమిస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణం ఒకటో వార్డులోని జిల్లా పరిషత్ సక్సెస్ బాలికల పాఠశాలలో మహిళా శక్తిని కొనియాడుతూ మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. విద్యాబోధన చేస్తున్న మహిళా ఉపాధ్యానియులను స్థానిక కాంగ్రెస్ నాయకులు "మడికొండ బ్రదర్స్" ఘనంగా సన్మానించారు. టీచర్లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం

- డిప్యూటీ తహసిల్దార్ రంజిత్ కుమార్



**హనుమకొండ, మార్చి 09 (ప్రజాజ్యోతి):** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని డిప్యూటీ తహసిల్దార్ రంజిత్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ తహసీల్దార్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రంజిత్ కుమార్ మాట్లాడు తూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటు తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, పరిపాలన వంటి అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. మహిళల హక్కులు, సాధికారత మరియు సమాన అవకాశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సంగీత, జీపివో లు కవిత, శోభ, జూనియర్ అసిస్టెంట్ వెన్నెల కార్యాలయ సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి శుభాకాంక్షలు

- టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య



**హసన్ పర్తి,మార్చి–9(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ ను హన్మకొండలోని వారి నివాసంలో సోమవారం టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన ఎర్రబెల్లి స్వర్ణ కు పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ ఎర్రబెల్లి స్వర్ణ ప్రజా సేవ కొరకు కాంగ్రెస్ పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య,కాంగ్రెస్ నాయకులు బొజ్జ సమ్మయ్య యాదవ్, మల్లం కుమార్, సురేందర్, భూపాల్ రెడ్డి, సర్దార్ రాజశేఖర్, కొండల్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష సిబ్బంది నిరసన




**పరకాల, మార్చి 09, (ప్రజాజ్యోతి):** సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వేతనాలు అమలు చేయడంతో పాటు గత సంవత్సరం 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పరకాల మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ)లో సోమవారం సిబ్బంది నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మూడు దశల పోరాటంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, డేటా ఎంట్రీ ఆపరేటర్ మహేందర్, సీఆర్‌పీలు రమేష్‌బాబు, రఘుబాబు, శ్రీలత, ఐఈఆర్‌పీ రమాదేవి, మెసెంజర్ రాధా, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు సారంగపాణి, జ్యోతి పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనాలను వినియోగంలోకి తీసుకురావాలి

- **రాయపర్తి ఎంపిడిఓ జి. కిషన్**



**రాయపర్తి, మార్చి 9 ప్రజా జ్యోతి** మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడివో) జి. కిషన్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, బుధవారం ఆయన రాయపర్తి గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ వనాలను ఏర్పాటు చేసిందని, ప్రతి గ్రామంలోనూ వీటిని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేసి, ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.**ముఖ్య అంశాలు:**పచ్చదనం – పరిశుభ్రత: మొక్కల పెంపకం, సంరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదు.నిరంతర పర్యవేక్షణ: 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రోజూ పనుల పురోగతిని సమీక్షించాలి.ప్రజా భాగస్వామ్యం:పల్లె ప్రకృతి వనాలను గ్రామస్థులు ఆహ్లాదకరంగా మార్చుకునేలా చూడాలి.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, రాయపర్తి సర్పంచ్ సహేంద్ర బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ , మరి యు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రగట్టుగుట్ట జాతరకు భారీ ఆదాయం



**హసన్‌పర్తి,మార్చి–9(ప్రజాజ్యోతి ):**హసన్‌పర్తిలో ప్రసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఎర్రగట్టుగుట్ట జాతర సందర్భంగా ఆదాయం భారీగా లభించింది. దేవాదాయ శాఖ అధికారులు సోమవారం లెక్కలు వెల్లడించారు. మొత్తం రూ.14,99,513 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఇందులో లడ్డూ, పులిహోర ప్రసాదాల ద్వారా రూ.2.51 లక్షలు, కొబ్బరికాయల టెండర్ ద్వారా రూ.1.45 లక్షలు, రంగుల రాట్నం ద్వారా రూ.1.27 లక్షలు సమకూరాయని వివరించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర విజయవంతం

- **దేవస్థానం చైర్మన్ మార్క రాజుకు సన్మానం**



**హసన్‌పర్తి,మార్చి–9(ప్రజాజ్యోతి ):**హసన్‌పర్తి గ్రామాల మధ్య ఇటీవల నిర్వహించిన శ్రీ శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలు విజయవంతంగా పూర్తైన సందర్భంగా దేవస్థానం చైర్మన్ మార్క రాజును భీమారం మిత్రబృందం ఘనంగా సన్మానించింది. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆకుల కుమార్, అటికం రవీందర్, సంఘాల విక్టర్ బాబు, చింతల లక్ష్మణ్, గుంజ సాయికుమార్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మూల దేవేందర్, దేవస్థాన డైరెక్టర్లు చాగంటి సదానందం, గందె సునీల్, మీసం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ మార్క రాజు మాట్లాడుతూ ఐదు రోజులపాటు నిర్వహించిన జాతర కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ పామ్ మరియు అరటి సాగు పై శిక్షణా కార్యక్రమం



**దామెర (ఊరుగొండ), మార్చి 09 (ప్రజాజ్యోతి ):**ఉద్యాన శాఖ అద్వర్యములో దామెర మండలం ఊరుగొండ గ్రామంలో అరటి సాగులో నూతన పద్దతుల పై, ఉద్యాన శాఖ పథకాలపై, రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అరటి సాగులో వేసవి సంరక్షణ సస్యరక్షణ చర్యలపై, అరటి గెల బ్యాగింగ్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానశాఖ అధికారి బి మానస అయిలుపామ్ సాగులో చేపట్టవల్సిన ఈ జాగ్రత్తలను, ఎరువులు, నీటి యాజమాన్య పద్దతులపై వివరించారు. ఉద్యానశాఖ ద్వారా అందుబాటులో ఉన్న కూరగాయల మినికిట్లు, ప్లాస్టిక్ క్రేట్స్ ఇతర పథకములను రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరుగొండ సర్పంచి పోలేపాక శ్రీనివాస్, ఉపసర్పంచ్ నంద్యాల శ్రవణ్ రెడ్డి, దమన్నపేట సర్పంచి దుబాసి నవీన్, రైతులు వైకుంఠం, బుచ్చిరెడ్డి తన ఆయిల్ పామ్ తోటలో పాటించిన మెలుకువలను ఇతర రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గంకిడి సాంబరెడ్డి, చెల్పూరి వైకుంఠం, బుచ్చిరెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ అవసరం



**రాయపర్తి, మార్చి 9 ప్రజా జ్యోతి** ఈరోజు రాయపర్తి మండల కేంద్రము లో భారతీయ జనతాపార్టీ (బీజేపీ )రాయపర్తి మండల పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.బీజేపి రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ సభాధ్యక్షత వహించగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ,నీతి నిజాయితీ,నిబద్ధత కలిగిన కలిగి, అనేక మంది కార్యకర్తలు త్యాగం చేసిన ఫలితంగా నేడు బీజేపీ అత్యంత పటిష్టమైన పార్టీ గా అవతరించి ధేశంలో అధికారంలో కొనసాగుతూ ఇరవై రెండు రాష్ట్రాలు,రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారంలో ఉంది అని తెలిపారు.కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ ఇచ్చి ప్రతీ ఒక్కరికీ బీజేపీ ఆశయాలు, క్రమశిక్షణ గురించి అవగాహన కల్పించి ప్రజా క్షేత్రంలో బీజేపీ శ్రేణులు అనుసరించాల్సిన విధానంపై మరియు రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం వ్యూహ రచన ఈ శిక్షణా తరగతుల ద్వారా భోదించడం జరుగుతుంది అని తెలిపారు.ఈశిక్షణా శిబిరంలో ఆరు సెషన్స్ లలో శిక్షకుల ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా ప్రశిక్షణా కమిటీ కో కన్వీనర్ వద్లకొండ రవి,మండల ప్రధాన కార్యదర్శులు మందపురి రాజు,నిమ్మల అనిల్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు మునవతు భద్ర మండల కార్యదర్శి మందపురి రాజశేఖర్ మండల బిజెపి నాయకులు కూన యాదగిరి, యాదయ్య,సోడియ సురేష్ భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు గారే అశోక్ మండల నాయకులు జక్కుల సందీప్ పందు రాకేష్ సిద్దు అధికారులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ 2025–26 కు ఎంపికైన విశ్వ జెనిత్ స్కూల్ ప్రాజెక్ట్



**పర్వతగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి )** పర్వతగిరి మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ఆర్. రితిక రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ ఇన్‌స్పైర్ 2025–26 కార్యక్రమానికి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని రితికను అభినందించారు. రితిక ప్రాజెక్ట్ ఎంపిక కావడం పాఠశాలకు మంచి పేరు తెచ్చిందని తెలిపారు. ఈ విజయంలో మార్గదర్శకులుగా నిలిచిన గైడ్ టీచర్లు వసంత, శ్వేతలను కూడా ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు రావాలని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇన్‌స్పైర్ కార్యక్రమానికి విద్యార్థిని ఎంపిక కావడం పర్వతగిరి మండలానికి గర్వకారణమని స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## మధ్యాహ్న భోజనం సరుకులు ప్రభుత్వం సరఫరా చేయాలి

- **10 నెలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**
- **ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి )**:ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి ) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా కార్మికులు ధర్నా నిర్వహించి గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనాలను ప్రతిరోజు పరిశీలించాలని కలెక్టర్ల సదస్సులో సూచించిన ముఖ్యమంత్రి, మార్కెట్ ధరలకనుగుణంగా మెనూ చార్జీలు కూడా పెంచితే బాగుండేదని అన్నారు.మార్కెట్ ధరలకు ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలు పొంతనే లేనందున నాణ్యతతో ఎలా చేస్తారని ప్రశ్నించారు.మార్కెట్ లో గ్రుడ్డు ధర రూ.8/–ఉంటే ప్రభుత్వం మాత్రం రూ.6/– చెల్లిస్తుంది,2 రూపాయల నష్టంతో వారానికి మూడు గ్రుడ్లు ఎలా వడ్డించాలో అధికారులే చెప్పాలని అన్నారు.ప్రభుత్వం పూర్తిగా సరుకులు సప్లై చేయాలని, ఎన్నికల హామీ ఇచ్చిన విధంగా రూ.10 వేలు వేతనం చేల్లించాలని,అలాగే అకారణంగా కార్మికులను తొలగించకుండా జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన పథకాన్ని హరేరామ, హరే కృష్ణ ఫౌండేషన్ కు అప్పగించే విధానం విరమించుకోవాలని డిమాండ్ చేశా రు.సమస్యలు పరిష్కారం కాని పక్షంలో అసెంబ్లీ సమావేశాల సంధర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ,గున్నాల రాజ కుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల,గడ్డం భారతి, కుడుముల సమ్మక్క,మద్ధి బోయి న భారతి,భాగ్య,సామ సమ్మక్క,రాధ,మహేశ్వరి, సమ్మక్క,కమల, బుల్లి,పుష్ప, మణెమ్మ,కవిత,నాగరాణి, అనసూర్య,పెంటమ్మ,సరోజన పాల్గొన్నారు.

## నేడు రాయపర్తి అంగడి (సంత) బహిరంగ వేలం

**రాయపర్తి మార్చి 9 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వారాంతపు సంత (అంగడి) వేలం 2026–27 సంవత్సరం 01 –4–26 నుండి 31–3–27 వరకు మంగళవారం 10–3–27న నిర్వహించడం జరుగునని గ్రామపంచాయతీ సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. పశువుల రహదారి, తయి బజార్ (గంప చిట్టి ) గొర్రెలు మేకల రహదారి వసూలు, కొరకు బహిరంగ వేళము నిర్వహించబడును. ఈ వేళము మండల పంచాయతీ అధికారి చే గాని వారి నుండి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును. ఆసక్తి గలవారు దిగువ తెలిపిన నిబంధనలకు లోబడి టెండర్లో పాల్గొనవలెను. అంగడి వేలంలో పాల్గొనేవారు గానీ వారి కుటుంబ సభ్యులు గానీ పంచాయతీకి ఎలాంటి బకాయిలు కలిగి ఉండరాదు. డిపాజిట్ దారుడు మాత్రమే వేలంలో పాల్గొనవలెను.వేలం పాట వెయ్యి రూపాయలకు తక్కువగా పాడరాదు పాటలో పాల్గొనేవారు ముందు సీల్డ్ టెండర్ లో జమచేయవలెను వేలం పాట అయిన వెంటనే మొత్తంలో నుండి 1/4నాలుగు శాతం డిపాజిట్ చేయవలెను. ప్రతి నెల రెండవ తేదీ లోపల కిస్తీ చెల్లించవలెను. పాల్గొని వారు ఉదయం 10 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాగలరు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం సరిగా అందేలా చర్యలు తీసుకోవాలి
- ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 09 ( ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధన విధానాలను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి, వారిచే పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి బోధనలో నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకొని, ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులతో మాట్లాడి, త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకొని, ఉగాది పండుగకు గృహ ప్రవేశం చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో ఇళ్ల నిర్మాణం జరగాలని, పనులు ఆలస్యం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీలోని రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్లపై చెత్త పేరుకుపోకుండా ప్రతి రోజూ శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెత్తను సమయానికి సేకరించి డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్లు, పాలు వంటి పోషకాహార పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు, ఆరోగ్య పరీక్షలు, బరువు, ఎత్తు నమోదు వంటి అంశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. స్వయంగా చిన్నారుల బరువును తూగి, ఎత్తును కొలిచారు. గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారంపై అధికారులను అడిగి తెలుసుకొని, సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లాలోని బచ్చన్నపేట మండలంలో ప్రజల ఇళ్లకు వెళ్లి ఆకస్మిక సందర్శన చేశారు. వారితో మాట్లాడి, పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్లపై వేయకుండా, నిర్ణయించిన చెత్త సేకరణ కేంద్రాలకు ఇవ్వాలని, అదే విధంగా నీటి తొట్టెలపై మూతలు తప్పనిసరిగా పెట్టుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో డీపీఓ వసంత, హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, డీఎల్పీఓ వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ మమత, ఎంపీఓ శ్రీనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దౌలత్‌నగర్ గ్రామ కంఠం భూమి కబ్జా వివాదం

- అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం



**పర్వతగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి )**పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ గ్రామంలో గ్రామ కంఠం ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి వెం చర్లు చేసి ప్లాట్లుగా విక్రయించారం టూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కల్లెడకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి మరియు అతని అనుచరులు సుమా రు 3 ఎకరాల 3 గుంటల గ్రామ కం ఠం భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని సుమారు 52 ప్లాట్లుగా విభజించి దాదాపు రూ.5 కోట్లకు విక్రయించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నించిన గ్రామస్థులపై బెదిరింపులు చేస్తూ, అక్రమ కేసులు పెట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గ్రామస్తులు పర్వతగిరి తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని తెలిపారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలో సర్వే నెంబర్ 424లో ఉన్న భూమి రైతుల పట్టా భూమిగా తేలిందని, గ్రామ కంఠం భూమికి సంబంధం లేదని రిపోర్టు వచ్చినట్లు గ్రామస్తులు వెల్లడించారు. దీనిపై అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసి ప్లాట్లు విక్రయించిన వారిపై అలాగే సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతూ గ్రామ సర్పంచ్ ఐలాపాక స్వరూప ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి వరంగల్ కలెక్టర్ ఆఫీస్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

## సాయిబాబా దేవాలయంలో మెగా కంటి వైద్య శిబిరం

- 52 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు



**ఏటూరునాగారం, మార్చి 9ప్రజా జ్యోతి**మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ ఫంక్షన్ హాల్లో సోమవారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరానికి ఎస్సై బి. మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి విచ్చేసిన వందలాది మందికి శంకర ఐ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 52 మందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఎంపికైనా రోగులందరినీ దేవాలయ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో హైదరాబాద్ లోని శంకర ఐ హాస్పిటల్ కు తరలించారు. హైదరాబాద్ కీ వెళ్లిన వారికి అక్కడ శంకర ఐ హాస్పిటల్ వారు ఉచితంగా భోజన, ప్రసతి సౌకర్యాలు కల్పించి, మంగళవారం శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని, బుధవారం వీరం దరినీ తిరిగి సురక్షితంగా ఏటూరునాగారానికి తీసుకురానున్నట్లు చైర్మన్ ప్రభాకర్ తెలిపారు. కంచి రామకోటి ట్రస్ట్ ద్వారా పూర్తి ఉచితంగా ఇటువంటి వైద్య సేవలు అందిం చడం గొప్ప విషయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సై మహేష్ మాట్లాడుతూ.. పేద ప్రజల కంటి వెలుగు కోసం దేవాలయ కమిటీ చేస్తున్న ఈ నిరంతర కృషి అభినందనీయమని కొనియాడారు. గత 6 మాసాలుగా ప్రతి నెలా ఇటువంటి శిబిరాలు నిర్వహించడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని ఎంతోమంది నిరుపేదలకు మేలు జరుగుతోం చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, ఆలయ కమిటీ సభ్యులు బచ్చు సతీష్ కుమార్, కే. నరసింహచారి, జగదీష్, వార్డు సభ్యులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలి

- టియస్ యూటీఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య.



**ఏటూర్ నాగారం మార్చి 09 ప్రజా జ్యోతి** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో, పట్టణ గురుకులల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలని భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం కస్తూర్బా గాంధీ విద్యాలయం ఏటూరునాగారంలో విద్యావనరుల కేంద్రం ఏటూరునాగారం లో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య హాజరై మాట్లాడుతూ 29 రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలనీ, కేజీబీవీ పాఠశాలలో కేర్ టేకెర్స్ నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా మార్చి 16 తేది న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా మార్చి 20 తేది న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో టియస్ యుటిఎఫ్ ఏటూరునాగారం మండల అధ్యక్షులు పత్రి కిరణ్ కోశాధికారి మండపు సంతోష్ కేజీబీవీ ఉపాధ్యాయులు అరుణ, స్వరూప, హరిత,రమాదేవి, సమగ్ర శిక్ష ఉద్యోగులు చాట్ల రవి, కోరం సత్యారావు, శ్రీధర్, చందర్ రావు, స్వరూప, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 8.5 కోట్ల సి ఆర్ ఆర్ నిధులతో సీసీ రోడ్స్ సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**ఏటూర్ నాగారం మార్చి 09 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండలం, శివపూర్ గ్రామం లో 80 లక్షల సి ఆర్ ఆర్ నిధులు రూపాయలతో మంజూరైన నూతన సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ పనులు సోమ వారం మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభం చేశారు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శివపూర్ సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ పనుల అభివృద్ధి అభ్యున్నతకై అధిక నిధులు మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న మంత్రి సీతక్క కృషి పట్ల, కృతజ్ఞతలు తెలిపారు .గ్రామస్తులు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ మహ్మద్,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,సర్పంచ్ జబ్బ సరోజ,మాజీ పి ఏ సి ఎస్ డైరెక్టర్ . ఉపసర్పంచ్ వంగపండ్ల సరిత–రవి,వార్డు సభ్యులు దనసరి సుగుణ,రేగ సరిత,దనసరి సంధ్య,పెంచికల శిరీష,ఆత్మ డైరెక్టర్ దుబ్బాక రాకేష్ రెడ్డి,ఈసం బిక్షపతి,గ్రామ కమిటీ అధ్యక్షులు గద్దరాజు,రేగ సాగర్,నర్సక్క,గోగుపల్లి అధ్యక్షులు సుంకరి సుధాకర్,కల్తీ యాదగిరి, దనసరి చందు, కామల్ల కుమార్,ఈసం స్వామి,లక్ష్మణ్, ఈసం మహేష్,యాస నాగిరెడ్డి, వట్టం అమృత,జంగారెడ్డి, కన్నబోయిన సాంబరాజు, రామచందర్,ఒరే రవి,సత్యం తదితరులు పాల్గొన్నారు

## మహిళా హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్.. రేగా కళ్యాణి

**ఏటూరునాగారం. మార్చి 09 ప్రజా జ్యోతి** మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ రేగ కల్యాణి గారు మాట్లాడుతూ... మహిళలుగా మన హక్కుల కోసం ప్రతి ఒక్కరం పోట్లాడాల్సిన అవసరం ఉందని అన్నారు. సోమవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఏటూరునాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఏటూరునాగారం పాఠశాలలో మండల కమిటీ కార్యదర్శి చిలుక రాజు పద్మశ్రీ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులకి ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకోనీ వస్తే మంత్రి దృష్టికి తీసుకోని వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీసీడిఓ రజిత మాట్లాడుతూ.. బాలికల విద్యలో కేజీబీవీ పాఠశాల కృషి సేవలు మరువలేనివి అన్నారు. కన్నాయి గూడెం మండల విద్యా శాఖఅధికారి వాసం సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి మహిళా ఉపాధ్యాయురాలు ఏజెన్సీ విద్యా బలోపేతం కోసం కృషి చెయ్యాల న్నారు. స మా వేశం అనంతరం అరవై మంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు దిలీప్, జిల్లా అధ్యక్షులు పాల ఉప్పస్వామి, ప్రధాన కార్యదర్శి పల్లె నాగ రాజు, r మ ండ ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు.. బడుగు రాజు, భూక్యా సారంగపాణి, మండల నాయకులు జాకిర్ అలీ, తన్విర్,బాలు రాజు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేవిధంగా చూస్తాము

- రాజన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ నర్సింగరావు



**కన్నాయిగూడెం, మార్చి 9 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ఉన్న రాజన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పోడెం నర్సింగరావు ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజపాలన 99, రోజుల ప్రణాళిక కార్యక్రమం, పారిశుద్ధ పనులు, మిషన్ భగీరథ, మంచినీటి పైపులైన్ లికేజి, విధి దీపాలు, నూతన ఎన్ఆర్ఈజీఎస్ పనులు, గ్రామంలో సిసి రోడ్లు, ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాల్లో నీరుపేద ప్రజలకు, చర్యలు తీసుకుంటూ గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలపై మాట్లాడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని నిర్ణయించారు. ఈ సందర్బంగా సర్పంచ్ పోడెం నర్సిగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేవిధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పల్లెర్ల దామోదర్, గ్రామవార్డు సభ్యులు కొయ్యల మహేష్, మల్లెల రాంబాబు, బొగ్గం బాబు, కొరగట్ల అనిత, కావిరి పూర్ణ, పీరీల ప్రమీల, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్, గ్రామ ప్రజలు మహిళాలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సుడు సర్వేయర్ల యూనియన్ ఏర్పాటు

- అధ్యక్షుడిగా కొండబోయిన దిలీప్, ఉపాధ్యక్షుడిగా ఈరెల్లి రాజమనోహార్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లాలో ఉత్తీర్ణత సాధించిన 97 మంది లైసెన్సుడు సర్వేయర్ల ఆధ్వ ర్యంలో ములుగు జిల్లా లైసెన్సుడు సర్వేయూనియన్ ను ఏర్పాటు చేశారు. లైసెన్సు డు సర్వేయర్ల యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొండబోయిన దిలీప్, ఉపాధ్యక్షుడిగా ఈరెల్లి రాజమనోహార్,జనరల్ సెక్రటరీగా బొనగాని సందీప్, సెక్రటరీలుగా పోరిక సునీల్, పాయం నిషాంత్,కో ఆర్డినేటర్ గా బుచ్చిబాబు లను ఎన్నికున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. లైసెన్సుడు సర్వేయర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. యూనియన్ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## స్వరూప మృతి పట్ల సర్పంచ్ చీదురు శంకర్ సంతాపం



**పర్వతగిరి, మార్చి 09 (ప్రజా జ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన సము ద్రాల స్వరూప అనారోగ్య కారణంగా మృతి చెంద డంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ వార్డ్ సభ్యులతో కలిసి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వరూప మృతి పట్ల సర్పంచ్ చీదురు శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో గ్రామ ప్రజలంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని మృతదేహానికి నివాళులు అర్పించారు.

## ఆర్కే డిజిటల్ ఫోటో స్టూడియో ప్రారంభించిన సర్పంచ్ ఎర్పుల శ్రీనివాస్



**పర్వతగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి )** పర్వతగిరి మండలం, సోమారం గ్రామంలో ఆర్కే డిజిటల్ ఫోటో స్టూడియో ఆదివారం ప్రారంభమైంది. ఈ స్టూడియోను జగ్గు తండా నివాసి జి. రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోమారం సర్పంచ్ ఎర్పుల శ్రీనివాస్ హాజరై రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారం భించారు. ఈ సందర్భంగా స్టూడియో యజమాని జి. రవి మాట్లాడుతూ సోమారం గుంటూరుపల్లి, జమలాపురం, గోరుగుట్ట తండా, డబుల్ బెడ్రూమ్ కాలనీ, నల్లకుంట తండా, చెరువు ముందు తండా ప్రాంతాల ప్రజలకు పాస్ ఫోటోలు తీసుకోవడం, అలాగే ఇళ్లలో జరిగే శుభకార్యాలు, వివాహాలు, ఇతర కార్యక్రమాలకు ఫోటోగ్రఫీ సేవలు అందుబాటులో ఉండేలా ఈ స్టూడియోను ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ ప్రాంతాల ప్రజలు ఫోటోలకు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు స్థానికంగా అన్ని రకాల ఫోటోగ్రఫీ సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని గ్రామస్థులు తెలిపారు. స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యజమాని జి. రవికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమలపురం సర్పంచ్ జున్ను కన కయ్య యాదవ్, గోరు గుట్ట తండా ఉపసర్పంచ్ బానోతు దేవేందర్, నాలం శివ, లావుడియా కిషన్ నాయక్, గుగులోతు జేతురాం, బానోతు ఈరియా, బానోతు రెడ్డి, బానోతు నెహ్రూ, ఫొటో గ్రాఫర్లు నవీన్, రమేష్, రవి సంతోష్ పాల్గొన్నారు.

## మహిళలే కుటుంబం.. సమాజానికి బలమైన ఆధారం



**వరంగల్ సిటీ, మార్చి 09(ప్రజాజ్యోతి ):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. వరం గల్‌లోని సుశీల్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు సొల్లేటి కళా వతి ఆధ్వర్యంలో గార్లపాటి శ్రీలత, తాటిపల్లి రాజమణి, తాటిపల్లి సుప్రియ, గోరంట్ల సంపూర్ణ, గంధం మంజుల తదితరులు సమన్వయం చేశారు. ఈ సంద ర్భంగా ఇటీవల సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైస్‌చైర్మన్‌లుగా ఎన్నికైన జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపల్ వైస్‌చైర్మన్ గంధం నరేందర్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు వంగేటి అశోక్, జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, జిల్లా కార్య దర్శి గంధం (బొట్టు) శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మహిళలు లేనిదే కుటుంబం, సమాజం ముందుకు సాగదని పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో మహిళలు కుటుంబాన్ని నిలబెట్టిన ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. ఆర్యవైశ్య మహిళలు వ్యాపార రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీల్లో విజేతలకు వరంగల్ నగరానికి చెందిన వ్యాపార సంస్థలు అందిం చిన బహుమతులు ప్రదానం చేశాయి. జిల్లా కార్యదర్శి దేసూ. లక్ష్మణ్, జిల్లా ఆర్య వైశ్య నాయకులు దివ్వెల పూర్ణచందర్, గార్లపాటి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే గన్ను స్వాతి తన ఇంట్లో ఆర్గానిక్ విధానంలో తయారుచే సిన "లక్ష్మి వరల్డ్ హోమ్ మేడ్ " ఉత్పత్తులను మహిళలకు ప్రదర్శించారు. కార్యక్ర మంలో కొడకండ్ల విజయ, కాత్యాయని, కవిత, వనజ, గంధం ఐశ్వర్య, తాటిపల్లి శ్రీజ తదితర మహిళలు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**పాలకుర్తి మార్చి 09/ ప్రజా జ్యోతి /**మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై రైతులకు సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఆధు నిక వ్యవసాయ పరికరాలుతో వ్యవసాయం సులభతరం అవుతాయని, ఖర్చు లు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోం దని తెలిపారు. అనంతరం మండల మహిళా సమైక్య భవనంలో కమ్యూనిటీ హలులో ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని ప్రారంభించారు. కుటుంబాల్లో ఏర్పడే వివిధ సమస్యలకు సలహాలు అందిస్తూ సామరస్యంగా పరిష్కారనికి ఈ కేంద్రం ఉపయోగపడు తుందని అన్నారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన సదస్సు



**కన్నాయిగూడెం, మార్చి 9 (ప్రజాజ్యోతి) :** మండలంలోని సర్వాయి గ్రామంలో వ్యవసాయశాఖ అధికారి ముంజా మహేష్ ఆధ్వర్యంలో సోమ వారం రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ముంజ మహేష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గించి లాభాలు పొందవచ్చని, క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించి, ముందు తరాలవారికి ఆరోగ్యవంతమైన జీవితం అందించాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పోషక విలువలు పెరుగుతాయని అందరూ ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కళ్యాణి, సర్వాయి గ్రామపంచా యతీ సర్పంచ్ నర్సయ్య, గ్రామ సీఆర్పి సౌజన్య, గ్రామ ప్రజలు రైతులు తదిత రులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి మార్చి03/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో 14 మంది లబ్ధిదారు లకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సోమ వారం మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయం సంక్షేమ పథకాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి,షాది చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, అధికా రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మహిళలు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**తరిగొప్పుల మార్చి 9 ప్రజాజ్యోతి :** గొర్రెల మేకల పెంపకందారులకు భారీ బడ్జెట్ కేటాయించి గొల్లకురుమలను ఆర్థికంగా ఆదుకోవాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ తరిగొప్పుల ఈరోజున గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(GMPS) మండల గౌరవ అధ్యక్షులు అవుల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేశారు అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ చేస్తామని ప్రకటించి కొంతమందికి ఇచ్చి మరికొంతమందితో డీడీలు కట్టించుకుని గొర్రెలు పంపిణీ చేయకుండా మోసం చేసింది ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీకి బదులుగా రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు ప్రకటించింది అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు గొర్రెల పంపిణీ చేయలేదు నగదు బదిలీ ఇవ్వలేదు పైగా గతంలో అప్పులు చేసి డీడీలు కట్టిన వారికి వారి డబ్బులు వారికి తిరిగి వాపసు చేసి గొల్ల కురుమలకు తీరని అన్యాయం చేశారు మన సంఘం పోరాట ఫలితంగా గొర్రెల మేకలకు సాధించుకున్న నట్టల మందులు గత ప్రభుత్వాలు సంవత్సరానికి మూడుసార్లు అందించేవి ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్కసారి మాత్రమే నట్టల మందు జీవాలకు పోసి చేతులు దులుపుకున్నటువంటి పరిస్థితి ఉన్నది. మూగజీవాలకు వస్తున్న ఈతర రోగాలకు కూడా పశు వైద్యశాలలో సరైన మందులు అందుబాటులో ఉండడం లేదు జిల్లాలో పశువైద్యశాలలో ఖాళీ పోస్టులు పూర్తి చేయలేదు జిల్లా వ్యాప్తంగా కుక్కల దాడులు రకరకాల ప్రమాదాలతో వందలాది గొర్రెలు చనిపోతున్నాయి ప్రభుత్వం వాటికి ఇన్సూరెన్స్ కల్పించడం లేదు ప్రమాదవశ్యాత్ మరణించిన గొర్రెల కాపరులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు గొల్ల కురుమల పట్ల వృత్తిదారుల సంక్షేమం పట్ల వీటికి ఒక స్పష్టమైన విధానం లేదు గ్రామాలలో గొర్రెల పెంపకదారుల సహకార సంఘాల పదవీకాలంలో ముగిసి ఏళ్ల గడుస్తున్న ఎన్నికలు జరపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు జిల్లా వ్యాప్తంగా గొర్ల కాపర్లు రాత్రి నిద్రిస్తున్న సమయంలో దుండగులు వచ్చి గొర్ల కాపరులపై దాడి చేసి గొర్రెలను ఎత్తుకెళుతున్న గొర్రెల కాపరులకు రక్షణ చట్టం తీసుకురావాలి మొంథా తుపాన్ లో అనేక గొర్రెలు చనిపోయాయి.

ఇప్పటి వరకు నష్టపరిహారం ఇచ్చిన పరిస్థితి లేదు ఈ మహాసభలో గొల్ల కురుమ వృత్తిదారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నాం ఈ మహాసభకు అధిక సంఖ్యలో రాగలరని మనవి ఈ కార్యక్రమంలో సుంకరి మల్లికార్జున, సుంకరి సమ్మయ్య, కర్రె కొమురయ్య, జల్లోరీ బాలయ్య, తెలజూరి రాజు, పాల్గొన్నారు

## చర్చిలకు నిధులు మంజూరు పట్ల హర్షం



**మహాముత్తారం,మార్చి 9. ప్రజాజ్యోతి** కాటారం సబ్ డివిజన్ చర్చిలకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసిన ఐటి మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్ సి పి ఎఫ్ అధ్యక్షుడు ఐతా దేవిడ్ కృతజ్ఞతలు తెలిపారు.క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ (కాటారం) 50 లక్షలు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ (మహాదేవ్ పూరు )50లక్షలు రివైవర్ చర్చ్ (కాటారం) 20 లక్షలు బెరకా చర్చ్ (కాటారం) 20 లక్షలు గాడ్స్ వీల్ ఇవంజికల్ చర్చ్ (దుబ్బపల్లి) 10లక్షలు బెతెస్థ ప్రార్థన మందిరం( దేవరాంపల్లి )10లక్షలు యెరూషలేము ప్రార్థన మందిరం (విలాసాగర్) చర్చ్ 10 లక్షలు బెతేస్థ పరిశుద్ధ ప్రార్థన మందిరం (గాదంపల్లి) (మలహార్ మండల్). 10లక్షలు యేసుక్రీస్తు ప్రార్థన మందిరం (కొయ్యూరు )చర్చ్ 5లక్షలు మల్హార్ మండల్ మహా ముత్తారం( మండలం )జీసస్ పవర్ మినిస్ట్రీస్ (ములుగుపల్లి )చర్చ్ 10లక్షలు జీసస్ క్రైస్ట్ గాస్పల్ చర్చ్ (మహాముత్తారం) 10లక్షలు ఐపిఎం చర్చి (మహాదేవపూరు )5 లక్షలు బిజిపిఎం చర్చ్ (కుదురుపల్లి )10లక్షలు బీజీపీఎం చర్చ్( భత్తికొట్టు )5 లక్షలు యేసు విశ్వాసుల ప్రార్థన మందిరం (లేంకలగడ్డ )15 లక్షలు సీయోను ప్రార్థన మందిరం (సర్వాయిపేట )10 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.క్రిస్టియన్ చర్చిలకు నిధులు మంజూరు కావడంతో క్రైస్తవులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వీరన్న డిమాండ్
- నల్ల బ్యాడ్జీలతో నిరసన



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 09** విద్యాశాఖలో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గోస్కుల వీరన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన మూడు దశల పోరాటంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఎస్ఎస్ఏ, కేజీబీవీ ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత లేక వేల కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, మెడికల్ లీవ్స్ కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నెరవేర్చాలని, గతంలో నిర్వహించిన 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జనరల్ సెక్రటరీ పరికి రమేష్, ఎస్ఓ లావణ్య, సీఆర్పీలు రాజేష్, సతీష్, మెసెంజర్ శంకర్, తదితర ఎస్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం కోసం అన్నదాతల ఎదురుచూపులు

- - మాటలకే పరిమితమైన సీఎం రేవంత్ రెడ్డి
- -నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ విమర్శ



**నెక్కొండ, మార్చి 09: (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని రైతాంగం పెట్టుబడి సాయం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తోందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం మాటలకే పరిమితమైందని నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయంపైనే ఆధారపడి బతికే రైతులకు సాగు పెట్టుబడి సాయం అందక పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అప్పుల కోసం రైతులు ఇతరుల వద్ద చేతులు చాచాల్సిన పరిస్థితి ఉండేదని, దానిని మార్చాలనే సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎకరానికి ఏడాదికి రూ.10వేల చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారని గుర్తుచేశారు. రైతు పక్షపాతిగా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నదాతను ఆదుకుందని కొనియాడారు. ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు (నెలకు సగటున రూ.1,250లేదా ఏడాదికి రెండు పంటలకు కలిపి) ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఇప్పుడు రైతులను నట్టేట ముంచిందని అజయ్ కుమార్ విమర్శించారు. నిధులు పూర్తిగా విడుదల చేయకుండా అసంపూర్తిగా జమ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. పాలనపై దృష్టి పెట్టకుండా కేవలం మాజీ సీఎం కేసీఆర్ను విమర్శించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. గత రెండేళ్లుగా కేవలం మాటలు తప్ప క్షేత్రస్థాయిలో అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రైతు కష్టాలను గుర్తించి వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు కంట కన్నీరు పెట్టిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన



**వాజేడు, మార్చి 09, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుండి 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు అవగాహనకై డిజిటల్ ప్యానెల్ స్క్రీన్ ద్వారా కార్యక్రమాన్ని సోమవారం వీక్షించారు. ఈనెల 14వ తేదీ నుండి జరుగనున్న పదవతరగతి పరీక్షలను విద్యార్థులు సమర్థవంతంగా రాయుటకు, ఎక్కువ మార్కులు సాధించేందుకు అనుసరించదగిన పద్ధతులు, పాటించవలసిన విధానాలను వివరించారు. విద్యాశాఖ సెక్రటరీ శ్రీమతి డాక్టర్ యోగిత రాణ పదవ తరగతి విద్యార్థులతో టీ సాట్ ద్వారా ముఖాముఖి అవుతున్న కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు వీక్షించారు. ఈ ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా యోగితా రానా మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా, నిద్రలేమికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటూ పరీక్షలు రాయాలని, సబ్జెక్టులకు సంబంధించిన విషయాలపై భయాందోళనలకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అధిక మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బొగ్గం కుమార్ బాబు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ గ్రామపంచాయతీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై డిగ్రీ విద్యార్థులకు అవగాహన



**గణపురం, మార్చి 09, (ప్రజాజ్యోతి):** ఎడ్యుకేషనల్ టూర్ లో భాగంగా భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై ఫీల్డ్ టూర్ ను సోమవారం చెల్పూర్ గ్రామపంచాయతీలో నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ గ్రీన్ కార్ప్స్, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, చెత్తను శాస్త్రీయంగా నిర్వహించే విధానం, పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల విద్యలో భాగంగా నిర్వహించిన ఈ ఎడ్యుకేషనల్ టూర్ ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంలో తమ వంతు కృషి చేయాల్సిన బాధ్యతపై వారికి చైతన్యం కలిగింది. ఈ కార్యక్రమంలో చెల్పూర్ గ్రామ సర్పంచ్ కావటి రజిత రవీందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి బాలకృష్ణ, స్వచ్ఛ భారత్ మిషన్ అధికారి వెంకటేష్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, తెలంగాణ గ్రీన్ కార్ప్స్ అధికారి సూర్యకిరణ్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన రైస్ మిల్లర్స్

- ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో నిరసన



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాకు చెందిన రైస్ మిల్లర్లు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకువెళ్లి తమసమస్యలను వివరించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మిల్లర్లు మాట్లాడుతూ..రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్న రైస్ మిల్ ఇండస్ట్రీ గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, విద్యుత్ చార్జీలు, గోదాముల కొరత, ధాన్యంఇ నాణ్యత సమస్యలు వంటి అనేక కారణాల వల్ల రైస్ మిల్లర్లు నష్టాల బాటలో నడుస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా 2019–20 కరోనా కాలంలో ప్రభుత్వం ధాన్యం భారీగా కేటాయించడంతో చాలా రైస్ మిల్లులు సమయానికి సిఎంఆర్ బియ్యం అందించలేక పోయాయని తెలిపారు. హమాలీలు,గోదాముల కొరత వంటి కారణాల వల్ల ధాన్యం నిల్వలు ఎక్కువ కాలం ఉండి నాణ్యత దెబ్బ తిన్నదని,దీనివల్ల మిల్లర్లు భారీనష్టాలను చవిచూశారని అన్నారు.అదేవిధంగా అప్పట్లో ధాన్యం మద్దతు ధర 1835 రూపాయలు ఉండగా ప్రస్తుతం 2025–26నాటికిఇ అది 2389రూపాయలకు పెరిగిందని తెలిపారు.ఈ పరిస్థితుల్లో డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించాలంటే అదనంగా లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని,దీనితో పాటు ప్రభుత్వం విధించిన 25 శాతం పెనాల్టీ మరియు 12 శాతం వడ్డీ మిల్లర్లపై తీవ్ర ఆర్థిక భారంగా మారిందని అన్నారు.ఇటీవల కరీంనగర్ జిల్లాలో ఒక డిఫాల్ట్ రైస్ మిల్ కుటుంబానికి చెందిన మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనను ప్రస్తావిస్తూ ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మిల్లర్లు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడవ వంతు రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా మారిన పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావలసిన మిల్లింగ్ చార్జీలు,ట్రాన్స్ పోర్ట్ చార్జీలు,డ్రైయేజ్ చార్జీలు, కస్టోడియన్ చార్జీలు కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ మరియు 12 శాతం వడ్డీని మాఫీ చేసి, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని నాలుగు వాయిదాలలో చెల్లించే విధంగా అవకాశం కల్పించాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వంను కోరింది.రైస్ మిల్ పరిశ్రమ రైతులకు మద్దతుగా నిలుస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక రంగమని,ఈ రంగం క్షీణిస్తే రైతులు,కార్మికులు, రవాణా రంగం వంటి అనేకు రంగాలు ప్రభావితమవుతాయని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే అనుకూల నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్,అసోసియేషన్ సభ్యులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సులను జయప్రదం చేయాలి

- ఎస్సై ముత్యం రాజేందర్

**రాయపర్తి మార్చి 9 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ రూపకల్పన లో భాగంగా పోలీస్ శాఖ వారు నిర్వహించే అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువతకు గంజాయి, మద్యపానం, ధూమపానం, జూదం వంటి దుర్ వ్యసనాల వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే అనర్థాలపై సదస్సుల్లో వివరించనున్నాం అని తెలిపారు. కార్యక్రమాలలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్, ఏవో వీరభద్రం, ఎంఈఓ శ్రీనివాస్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరుణ్ చంద్ర, అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు & నార్కోటిక్ లీగల్ బృందం ప్రతినిధులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తారు అన్నారు. 10 వ తేదీన ఉదయం 8 గంటలకు రాయపర్తి 10 గంటలకు మైలారం 11:30 కు కొండూరు మధ్యాహ్నం మూడు గంటలకు కొత్తూరులలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. ఈ సమావేశాలకు మండలంలోని ప్రజలందరూ, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## పూలమ్మ కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన తొగరు చెన్నారెడ్డి

- 50 కేజీల బియ్యం అందజేత



**చెన్నారావుపేట మార్చి 9 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన దొంతరబోయిన పూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొగరు చెన్నారెడ్డి స్పందించారు.మృతురాలి కుమారులు నాగమల్లు, స్వామిలను పరామర్శించిన అనంతరం, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ 50 కేజీల బియ్యాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నూనె స్వామి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వంగపండ్ల రాజు, మంద శంకర్, అంబాల శ్రీను, అరె శేఖర్, వల్లజి మహేందర్, పిల్లల వీరన్న, నల్లకుంట్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ కోసం వృద్ధుల పాట్లు

- 4 కిలోమీటర్ల నడక తప్పని వైనం.

**చెన్నారావుపేట మార్చి 9 (ప్రజా జ్యోతి)** ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అందుతున్నా, క్షేత్రస్థాయిలో పింఛన్ దారుల కష్టాలు మాత్రం తీరడం లేదు. చెన్నారావుపేట మండలం తోపనగడ్డ తండాకు చెందిన వృద్ధులు, వికలాంగులు తమ పింఛన్ డబ్బులు తీసుకోవడానికి సుమారు 3 నుండి 4 కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్లాల్సి వస్తోంది. వయసు పైబడిన వారు, అనారోగ్యంతో ఉన్నవారు ఇంత దూరం నడవలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గత కొద్ది రోజుల క్రితం జరిగిన గ్రామసభలో లబ్ధిదారులు తమ గోసను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. కాలినడకన వెళ్లలేక తాము పడుతున్న అవస్థలను వివరించగా, ఈ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. అయితే, ఆ హామీ ఇచ్చి రోజులు గడుస్తున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నడవలేని స్థితిలో ఉన్న మాకు పింఛన్ డబ్బులు చేతికి అందేలా చూడాలి.పింఛన్ తీసుకోవడమే ఒక ప్రహసనంగా మారిందని, ఎండలో అంత దూరం నడవలేక నీరసించిపోతున్నామని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, తండా వాసులకు అందుబాటులో పింఛన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## పట్టణంలో త్రాగునీటి సమస్య, రోడ్లు డ్రైనేజీ సమస్యలు దశలవారీగా పూర్తి

- చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్





**నర్సంపేట మార్చి 9 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపల్ పర్యటనలో భాగంగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని 13,14,15వ వార్డు కౌన్సిలర్లు ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, భూక్య మత్యనాయక్ తో కలిసి సోమవారం పర్యటించిన నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం లక్ష్మీరామానంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో పర్యటిస్తున్నప్పుడు వార్డు ప్రజలతో మాట్లాడుతూ సమస్యలపై అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు, వార్డులో పర్యటిస్తున్నప్పుడు స్థానిక కౌన్సిలర్ ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, మాత్య నాయక్ మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్య ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో తీరుస్తామన్నారు, వార్డు తోపాటు మున్సిపల్ పరిధిలోని నెలకొన్న తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు ఇతర సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఎస్సై శ్యామ్, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ అశోక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ మిడిమాలపు మధు, మాజీ సొసైటీ డైరెక్టర్ బైరి జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తాళ్ల పెల్లి దేవేందర్, మిడిమాలపు దామోదర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, మేడి రంజిత్, కీసరి భరత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నేతల పరామర్శ



**చెన్నారావుపేట మార్చి 9 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోవింద సంపత్ తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాన్నె వెంకన్న,ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంపత్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, మాజీ ఎంపీటీసీ కడారి సాయిలు, మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి, నాయకులు సంపత్ రెడ్డి, ఎర్ర మల్లారెడ్డి, కడారి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారికి ఇరువైపులా డోజర్ తో రోడ్డు శుభ్రం

- సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి మార్చి 9 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ సహేంద్ర బిక్షపతి ఆదేశాల మేరకు జాతీయ రహదారికి ఇరువైపులా డోజర్ తో శుభ్రము చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహమ్మద్ ఫెరోజ్, గారె కళ్యాణి విష్ణు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామాల్లో ఉచిత విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు



**వెంకటాపురం, మార్చి 9 (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాట్లు చేస్తున్నామని విద్యుత్ శాఖ ఏడిఈ ఉమారావు పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం వి ఆర్ కె పురం గ్రామంలో క్రొత్తగా 25 కెవిఏ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ప్రధాన మ ంత్రి దర్తీ అభియాన్ యోజన కార్యక్రమంలో భాగంగా వాజేడు, వెంకటాపురం మండలాలలోని గిరిజన గ్రామాలలో వెలుగులు నింపడం కొరకు మీటర్లు లేని వారికి ఉచితంగా విద్యుత్ మీటర్లు అవసరం ఉన్నచోట ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ స్తంభాలు వేసి సర్వీస్ వైర్ తో పాటు మీటర్లను బిగించడం జరుగుతుందని తెలియజేశారు .అనంతరం వి ఆర్ కె పురం సర్పంచ్ శ్రీమతి డి.రమ్య మాట్లాడుతూ. .పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను అలాగే కొన్ని వీధుల్లో కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఏడిఈ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం విద్యుత్ శాఖ ఏ ఈ హనుమాన్ దాస్,ఏఎల్ఎం ఫరీద్,సర్పంచ్ డి.రమ్య,ఉపసర్పంచ్ పి.రాజేశ్వరి,వార్డ్ మెంబర్ డి.రవి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిణిగా మానుపాటి పాపమ్మ బాధ్యతల స్వీకరణ



**చెన్నారావుపేట, మార్చి 09 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిణి ఎంఈఓ గా మానుపాటి పాపమ్మ సోమవారం మండల వనరుల కేంద్రం ఎంఆర్ సి కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు రిటైర్డ్ ఎంఈఓ రత్నమాల, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఆమె మాట్లాడుతూ...మండలంలోని పాఠశాలల సమగ్ర అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రాబోయే విద్యాసంవత్సరం జూన్ లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈదునూరి రవీందర్ రెడ్డి, అంగోతు భద్రయ్య, పూజారి సురేందర్ గౌడ్, పత్తి నర్సింహారెడ్డి, పిన్నింటి బాలాజీరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర రావు, వేంకటేశ్వర రావు, తేజావత్ జయ, పలువురు ఉపాధ్యాయులు, ఎం.ఆర్.సి సిబ్బంది మరియు సీఆర్పీలు పాల్గొన్నారు.

## శివరామపురం గ్రామంలో ముమ్మరంగా డ్రైనేజ్ పూడికతీత పనులు

- **సర్పంచ్ హేమలత రత్నాకర్ రెడ్డి**



**గాయపర్తి మార్చి 9 ప్రజా జ్యోతి** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా రాయపర్తి మండలం శివరామపురం గ్రామములో సోమవారం ముమ్మరంగ పారిశుద్ధ్య పనులు చేపట్టి డ్రైనేజీలు క్లీన్ చేయడం జరిగింది గ్రామ సర్పంచ్ హేమలత రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనములో శుభ్రం చేయడం జరిగింది. పాల్గొన్నవారు సర్పంచ్ హేమలత రత్నాకర్ రెడ్డి కార్యదర్శి వీరేందర్ నాయక్ కారోబార్ మహాత్మ వార్డ్ నెంబర్ లతా యాకయ్య మరియు అనిత రవి గ్రామ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## చంద్రవెల్లి లో వైభవంగా విగ్రహాల పునః ప్రతిష్టాపన

- **నందీశ్వరుడు, అభయాంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన**





**మల్హర్, మార్చి 09 ప్రజాజ్యోతి** భూపాలపల్లి – పెద్దపల్లి జిల్లాల సరిహద్దుల్లోని తాడిచెర్ల – ఖమ్మంపల్లి గ్రామాల మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ చంద్రవెల్లి శివాలయంలో సోమవారం ఆలయ చైర్మన్ ఇందారపు లక్ష్మి, వైస్ చైర్మన్ చిలుక రాధిక ల ఆధ్వర్యంలో నందీశ్వరుని విగ్రహాల పునఃప్రతిష్టాపన, అభయాంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి, విశ్వేశ్వర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి, గ్రామ దేవతల విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్త పూజలు యంత్ర ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతి, అభిషేకాలు వంటి కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పురాతన కాకతీయుల కాలం నాటి ఆలయంలో భక్తుల శివనామ స్మరణ, శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు, తాడిచెర్ల, ఖమ్మంపల్లి, మంథని, ముత్తారం, ఓడేడ్, పెద్దపల్లి, గోదావరిఖని తదితర గ్రామాలు పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చల్లని త్రాగు నీరు, పులిహోర ప్యాకెట్లు, పండ్లు, స్వీట్లను అలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు.

## నెక్కొండలో భారీ ఉచిత వైద్య శిబిరం



**నెక్కొండ, మార్చి 09 (ప్రజాజ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులతో భారీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు. మండల వైద్యాధికారి డాక్టర్ రాహేల తన్వీర్, డాక్టర్ సుమన్ పర్యవేక్షణలో గైనకాలజీ, డెంటల్, పీడియాట్రిక్, ఆప్తాల్మిక్, ఆర్థోపెడిక్ నిపుణులు రోగులను పరీక్షించారు. మొత్తం 162 మందికి పరీక్షలు చేయగా, 44 మందికి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీవో ఎన్సీడీ డాక్టర్ ఇక్తదార్ అహ్మద్ అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో ఎస్సై మహేందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, వైద్యులు డీ. స్వాతి, కె. సింధు, సింధూరి, కె. సాయి నందిని, రాజశేఖర్, జె. రసజ్ఞ పాల్గొన్నారు. అలాగే హెల్త్ సూపర్ వైజర్ వరమ్మ, హెల్త్ అసిస్టెంట్ రవిచందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేష్, సిబ్బంది సరిత, రజిత, నాగలక్ష్మి, యాక లక్ష్మి, సరోజ, స్వప్న, అర్చన, బాబు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామదాసు సేవ సమితి శ్రీరామ దాసు భజన మండలి ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాల శోభయాత్ర



**గణపురం మార్చి 09, (ప్రజాజ్యోతి):** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో శ్రీ భద్రాచల సీతారాములా కల్యాణ కోటిగోటి తలంబ్రాల కార్యక్రమం ప్రతి సంవత్సరం సామూహికంగా చేయడం అనవయితీగా వస్తుంది ఈ సంవత్సరం 12-03-2026 గురువారం రోజునా కోటి గోటి తలంబ్రాల శోభయాత్ర నిర్వహణకు మండల తహసీల్దార్ సత్యనారాయణ స్వామి ఎంపీడీఓ భాస్కర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు సబ్ ఇన్స్పెక్టర్ రేఖ అశోక్ గారిని మర్యాద పూర్వకముగా ఆహ్వానించడం జరిగిందని శ్రీ రామదాసు సేవ సమితి ఉమ్మడి జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారావుపేట సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్ భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్ ఉపాధ్యక్షులు దూలం శంకర్ పనికేలా శివకృష్ణ సమితి సభ్యులు కురిమిల్ల తిరుపతి గందే ప్రకాష్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణకు బాలికలు టీకా వేయించుకోవాలి

- **డాక్టర్ అల్లూరి అనూష**

**గణపురం మార్చి 09, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం చేపట్టిన గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ కార్యక్రమంలో భాగంగా 14 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని గణపురం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి. అనూష సోమవారం తెలిపారు.మండల పరిధిలో పుట్టిన తేదీ 2011 మార్చి 07 నుండి08 మధ్య ఉన్న బాలికలు ఈ టీకాను వినియోగించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.మండలానికి చెందిన బాలికలు భూపాలపల్లి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో టీకా వేయించుకోవాలని సూచించారు. టీకా వేయించుకునే సమయంలో బాలికలు తమ ఆధార్ కార్డు వెంట తీసుకు రావాలని అలాగే తల్లి తప్పనిసరిగా వెంట ఉండాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు టీకా అందుబాటులో ఉంటుందని చెప్పారు.బాలికల ఆరోగ్య రక్షణ కోసం ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని డాక్టర్ అనూష కోరారు.నేడు వైద్య శిబిరం గణపురం ప్రాథమికఆరోగ్యకేంద్రం లో నేడు మంగళవారం10న జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ అనూష తెలిపారు. స్త్రీల సమస్యలు, గర్భిణులకు , పిల్లలకు, కంటి సమస్యలు, ఎముకల సమస్యలు, పంటి సమస్యలు, జనరల్ మెడిసిన్ వైద్యులు వైద్య శిబిరంలో అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఉదయం 9 గంటలకు నుండి స్పెషలిస్ట్ సేవలు ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**మల్హర్, మార్చి 09 ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన తాడిచెర్ల జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సోమవారం తాటిచెర్ల గ్రామ ఐదవ వార్డ్ సభ్యులు, ఎన్ హెచ్ ఆర్ జిల్లా సభ్యులు తిర్రి అశోక్ గౌడ్ తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా పది విద్యార్థులకు పరిక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ జిల్లా అధ్యక్షులుగా సంపత్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి, జయభాస్కర్, శ్రీనివాస్, పూర్ణచందర్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.